74)శ్రీ

ప॥ వివేకించ వేళ లేదు విజ్ఞానమార్గమందు। భవసంపదలపెద్దపౌజు చూచీ జీవుడు॥

చ॥ చిత్తమనియెడిమహాసింహాసనం బెక్కి। హత్తిబహుపరాకాయ నదె జీవుడు।
గుత్తపుదేహమనేటికొలువు కూటములోన। జొత్తు బ్రకృతినాట్యము చూచీని జీవుడు॥

చ॥ పంచేంద్రియములనేబలుతెజీలపై నెక్కి। అంచల వయ్యాళిదోలీ నదె జీవుడు।
ముంచినకర్మములనే ముద్రలపెట్టెలు దేచ్చి। సంచముగా లెక్కవెట్టి సరి దాచీ జీవుడు॥

చ॥ యిచ్చ గామక్రోధాలనే హితమంత్రులును దారు। తచ్చి తలపోసుకొనీ దగ జీవుడు।
అచ్చపుశ్రీవేంకటేశు డంతరాత్మై యుండగా। పచ్చిగా నాతని జూచి భ్రమసీని జీవుడు॥